సైబరాబాద్ తరఫున ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్ ప్రాతినిధ్యం



జీడిమెట్ల: తెలంగాణ పోలీస్ అకాడమీలో ఈనెల 19వ తేదీ వరకు నిర్వహిస్తున్న డ్యూటీ మీట్ కార్యక్రమానికి సైబరాబాద్ తరఫున ప్రాతినిధ్యం వహించడానికి జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్ సెలెక్ట్ అయ్యారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తొలిసారి నిర్వహిస్తున్న డ్యూటీ మీట్ కార్యక్రమానికి ప్రాతినిధ్యం వహించేందుకు పరీక్ష నిర్వహించగా అందులో జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ మల్లేష్ ప్రతిభ కనబరిచారు. అందుకు గాను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి గడ్డం మల్లేష్‌ను సెలెక్ట్ చేశారు. సైబరాబాద్ తరఫున ప్రాతినిధ్యం వహించే అవకాశం తనకు రావడం పట్ల ఇన్‌స్పెక్టర్ మల్లేష్ సంతోషం వ్యక్తం చేశారు. ఆయనకు జీడిమెట్ల పీఎస్‌లో పనిచేసే సబ్ ఇన్‌స్పెక్టర్స్, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

జాతీయ స్థాయి పోటీలకు వైష్ణవి



పోటీలకు ఎంపికైన వైష్ణవిని అభినందిస్తున్న శ్రీనిధి గ్లోబల్ స్కూల్ యాజమాన్యం

కుత్బుల్లాపూర్: ఖేలో ఇండియా సౌత్ జోన్ సబ్ జూనియర్ జాతీయ స్థాయి పోటీలకు కుత్బుల్లాపూర్ పద్మానగర్ ఫేజ్–2లోని శ్రీనిధి గోబల్ స్కూల్ విద్యార్థి వైష్ణవి ఎంపికైంది. ఇటీవల జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన వైష్ణవి ఈనెల 15 నుంచి 17వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో శ్రీనిధి స్కూల్స్ చైర్మన్ వెంకటేశ్వర్‌రావు, ప్రెసిడెంట్ మేడమ్ రాజేశ్వరి, ప్రిన్సిపాల్ ఎస్.కోమలా దేవి, పీఈటీ శ్రీకాంత్ విద్యార్థి వైష్ణవిని అభినందించారు.

జన్మదిన శుభాకాంక్షలు



రాజిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

కుత్బుల్లాపూర్: కొంపల్లి మున్సిపాలిటీ బీజేపీ ఫ్లోర్ లీడర్, జిల్లా ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. కొంపల్లిలో ఆయన నివాసానికి బీజేపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తల పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనతో కేకులు కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అసెంబ్లీ కో–కన్వీనర్ పొతూరి శివాజీ రాజు, రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు సరితారావు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ సాగర్, కొంపల్లి పట్టణ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, నాయకులు కొండల్‌రెడ్డి, శంకర్‌నాయక్, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉంటా.. సమస్యలు పరిష్కరిస్తా



కూన శ్రీశైలంగౌడ్‌ను కలిసిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు

కుత్బుల్లాపూర్: ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. సోమవారం షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో కొంపల్లి మున్సిపల్, నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను శ్రీశైలంగౌడ్‌కు విన్నవించగా స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో ఫోన్లలో మాట్లాడి తగుచర్యలు చేపట్టాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంటానని, అభివృద్ధి ఫలాలు అన్ని ప్రాంతాలకు అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు.

సంక్షేమ సంఘాలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



కార్పొరేటర్‌ను కలిసిన సంజయ్‌గాంధీనగర్ కమిటీ సభ్యులు

రంగారెడ్డినగర్: సంక్షేమ సంఘాలు స్థానిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రంగారెడ్డినగర్ కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్ అన్నారు. సంజయ్‌గాంధీనగర్ నూతన కమిటీ అధ్యక్షుడు బండారు నారాయణ, ప్రధాన కార్యదర్శి వెంకట్‌ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో సోమవారం కార్పొరేటర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి విజయశేఖర్‌గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బస్తీలో ఏ సమస్య నెలకొన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. , అదే విధంగా మౌలిక సదుపాయాల కల్పనకు తన పూర్తి సహకారం ఉంటుందన్నారు. కమిటీ సభ్యులు కిరణ్, వెంకన్న, షేక్ సోహైల్, సుధీర్, సుమన్, చిన్నా, రాజేష్, శ్రీనివాస్, కిషోర్, పరిమళ తదితరులు ఉన్నారు.

శైలజకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం



నిజాంపేట్: శ్రీవిజయదుర్గ రామలింగేశ్వరస్వామి ఆలయ ఓం పరంపర వ్యవస్థాపకురాలు శైలజ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు. ఇటీవల శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా ఆలయంలో శైలజ ఆధ్వర్యంలో అష్టోత్తర శత కుండాత్మక భగవద్గీత అగ్ని హోత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇలాంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టిన శైలజకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ జ్యూరీ సభ్యుడు అశోక్‌కుమార్ సోమవారం రికార్డు నమోదు పత్రాన్ని అందజేశారు.

గంట వర్షానికే.!

ఎక్కడికక్కడ నిలిచిపోయిన వరదనీరు



ఆదిత్యగార్డెన్‌ను ముంచెత్తిన వరదనీరు



భారీగా వరదనీరు చేరడంతో స్తంభించిన ట్రాఫిక్



ఇళ్లల్లోకి చేరిన నీటిని మోటార్ సహాయంతో బయటకు తోడుతున్న దృశ్యం

నిజాంపేట్: గంట పాటు కురిసిన భారీ వర్షంతో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.. సోమవారం సాయంత్రం ఒక్కసారిగా మేఘావృతమై భారీ వర్షం పడటంతో ఆదిత్య గార్డెన్ కాలనీ, సాయి నగర్ కాలనీ, ప్రగతినగర్, బాచుపల్లి, నిజాంపేట్ తదితర ప్రాంతాలను వరదనీరు ముంచెత్తింది. పలు ఇళ్లలోకి వరదనీరు చేరింది. దీంతో మోటార్ల సహాయంతో నీటిని బయటకు తోడారు. రోడ్లపై భారీగా వరదనీరు చేరడంతో వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడ్డారు. సందట్లో సడేమియా అన్నట్లుగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ప్రధాన రోడ్డులో ఉన్న గుంతల్లోకి వరద నీరు చేరడంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది.

మోకాళ్ల లోతు వరకు 200 మీటర్ల మేర నిలిచిన నీరు..

సుభాష్‌నగర్: భారీ వర్షానికి సూరారంలోని ప్రధాన రోడ్డులో మరోసారి పెద్ద ఎత్తున నీరు చేరింది. సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి సూరారంలోని నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రికి ఎదురుగా ఉన్న ప్రధాన రోడ్డులో మోకాళ్ల లోతు వరకు 200 మీటర్ల పొడవు మేర నీళ్లు నిలిచాయి. సాయి పూజ థియేటర్, నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రి వద్ద రెండు కల్వర్టును మూసేయడం వల్లనే వర్షం పడిన ప్రతిసారి ఈ సమస్య తలెత్తుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. కల్వర్టులను కబ్జా చేసిన వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



ఇళ్లల్లోకి చేరిన వరదనీరు





ప్రగతినగర్ పరిధిలో ఓ వీధిలో చేరిన భారీ వరద



సాయినగర్‌లో ఓ ఇంటి ముందు చేరిన వరదనీరు

మోకాలు లోతు వరదనీరులో రోడ్డు దాటుతున్న ప్రయాణికులు



ఆదిత్యగార్డెన్స్ నుంచి ప్రగతినగర్‌కు వెళ్లే రోడ్డును ముంచెత్తిన వరదనీరు



సూరారం నారాయణ మల్లారెడ్డి ఆస్పత్రి వద్ద రోడ్డును ముంచెత్తిన వరదనీరు

తండ్రీకొడుకుపై వీధి కుక్కల దాడి



కుక్కల దాడిలో గాయపడిన మల్లయ్య

దుండిగల్: తండ్రి, కొడుకులపై వీధి కుక్కలు దాడి చేసిన సంఘటన దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో చోటు చేసుకుంది. దుండిగల్ మున్సిపల్ బౌరంపేట ప్రాంతానికి చెందిన మల్లయ్య(50), అతని కుమారుడు నాగరాజు(30)లు ఆదివారం రాత్రి నడుచుకుంటూ ఇంటికి వస్తున్నారు. ఇదే క్రమంలో బౌరంపేటలో వీధి కుక్కలు వీరిద్దరిపై దాడి చేసి గాయపరిచాయి. వీరిని స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తరలించడంతో ప్రాథమిక చికిత్స నిర్వహించారు. ఇదిలా ఉండగా ఈ నెల 2వ తేదీన బౌరంపేటలోనే రెండో తరగతి చదువుతున్న జశ్వంత్ అనే ఆరేళ్ల బాలుడిపై వీధి కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన విషయం తెలిసిందే. దుండిగల్ మున్సిపల్ పరిధిలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఓ చోట రోడ్డు ఉండదు.. మరో చోట మురుగు పారని రోజు ఉండదు!



సీసీరోడ్డు లేకపోవడంతో బురదగా..



రోడ్డుపై మురుగు పారడంతో...

జీడిమెట్ల: రాంరెడ్డినగర్‌లో రోడ్లు, భూగర్భ డ్రైనేజీ సరిగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుభాష్‌నగర్ డివిజన్‌లోని రాంరెడ్డినగర్‌లో కొన్ని రోడ్లు ఇప్పటికీ సీసీరోడ్లు వేయకపోవడంతో ఇంకా మట్టిరోడ్లుగానే ఉన్నాయి. వర్షం కురిసిన ప్రతిసారి రోడ్లపై వర్షపునీరు నిలవడంతో రోడ్లు బురదమయంగా మారుతున్నాయని ప్రజలు అంటున్నారు. రోడ్లపై నీరు నిలవడంతో మట్టిరోడ్లు మొత్తం బురదమయంగా అవుతున్నాయని రోడ్లపై నడవడం ఇబ్బందిగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పట్టించుకుని సీసీరోడ్లు లేని చోట రోడ్లు వేయించాలని ప్రజలు కోరుతున్నారు.

భూగర్భ డ్రైనేజీ అస్తవ్యస్తం..

రాంరెడ్డినగర్‌లోని కొన్ని రోడ్లలో భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్‌లో ఔట్‌ఫ్లో సరిగా లేకపోవడంతో ప్రతిరోజు మురుగు పారుతోంది. దీంతో తీవ్రమైన దుర్వాసన వస్తోందని కాలనీవాసులు అంటున్నారు. ప్రతిరోజు భూగర్భడ్రైనేజీ ఔట్‌ఫ్లో సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని పాత భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ స్థానంలో కొత్త భూగర్భ డ్రైనేజీ పైపులైను ఏర్పాటు చేసి ఔట్‌ఫ్లో సరిగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కేటీఆర్‌ను కలిసిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు



కేటీఆర్‌ను కలిసిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను సోమవారం పలువురు ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌తో పాటు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శుభాకాంక్షలు తెలియజేశారు.

మెరుగైన సదుపాయాలకు సమష్టిగా పనిచేయాలి

నిజాంపేట్: మౌళిక సదుపాయాలను మెరుగు పరిచేందుకు సమష్టిగా పని చేయాలని నిజాంపేట్ మేయర్ కొలన్ నీలారెడ్డి అన్నారు. సోమవారం నిజాంపేట్ కార్పొరేషన్‌కు చెందిన పలు విభాగాల అధికారులు, సూపర్‌వైజర్లు, సిబ్బంది మేయర్ నీలారెడ్డి దంపతులను కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ మెరుగైన సేవలు అందించాలని అన్నారు.

తాగునీరు.. రోడ్డుపాలు!

జగద్గిరిగుట్ట: కొన్ని వందల కిలోమీటర్ల నుంచి గ్రేటర్ నగరానికి వస్తున్న గోదావరి నీరు, జలమండలి అధికారుల నిర్లక్ష్యం కారణంగా వృథాగా పోతున్నాయి. డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో తాగునీరు రోడ్లపై వరదలా పారుతున్నాయి.. ముఖ్యంగా సోమయ్యనగర్, మైసమ్మనగర్, షిరిడి హిల్స్, అంజయ్యనగర్, జగద్గిరినగర్, రింగ్‌బస్తీ, శ్రీనివాస్‌నగర్ ప్రధాన రహదారులలో వెళ్లే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం నీటిని వదిలే సమయంలో ఇటు ఆఫీస్‌కు వెళ్లే ఉద్యోగస్తులు, కాలేజీలకు వెళ్లే వారు చాలా ఇబ్బంది పడుతున్నారు. రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు నీరు వృథాగా పోకండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



శ్రీనివాస్ నగర్ ప్రధాన రహదారిలో..



సోమయ్యనగర్ రోడ్డులో..



రింగ్ బస్తీలో వరదలా పారుతున్న తాగునీరు

మరమ్మతులు చేపట్టండి



జగద్గిరిగుట్ట: రింగ్ బస్తీలో డ్రైనేజీ మ్యాన్‌హోల్ కుంగిపోవడంతో మురుగు రోడ్లపై పారుతోంది. ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

IN THE COURT OF X JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, MANORANJAN COMPLEX, HYDERABAD
This the 10th Day of September, 2024
Present: Smt Gopu Rajitha,
X Judicial Magistrate of First Class,
Manoranjan Complex, Hyderabad
Crl.M.P.No.1236/2024
In
STC.NI.NO.12758/2022

Between:
M/s Ayushman Merchants Private Limited Office at Shyam Arihant 5th Floor, 1-8-304-307/10 & 11, Patigadda Road, Secunderabad, rep by its Commercial Manager - Legal, Mr. Syed Najeeb Ahmed S/o Late Syed Hameed, Age about 54 years, R/o Flat No. 101 Seven Hills Enclave, Opp Wesley Church, Chilkalguda, Padmaraonagar, Secunderabad.
TS Cell: 8309906511 ......Complainant
AND
1. Kanthamaney Polymer Pvt Ltd, Rep by its manager Director, Ravi Chander Poondamalli, Sampath Kumar C/o [illegible], Phase - 1, Jeedimetla, Hyderabad
2. Ravi Chander Poondamalli Sampath Kumar R/o 21-237, Hanuman Nagar Colony, West Venkatapuram, Alwal, Secunderabad-500015 ----Accused

ORDER

Petition is Filed U/s 82of CrPC by the petitioner/complainant praying the court to order proclamation praying the court to order proclamation in Sakshi Daily Newspaper of Telangana edition for securing the presence of the accused.
It is submitted by the learned counsel for the petitioner/complainant that Non Bailable Warrant was issued against the Respondent/Accused No. 1 & 2 for non appearance before the court. Further the Respondent/Accused No. 1 & 2 have absconded, the petitioner/complainant is unable to execute the NBW issued against them. Further submitted that petitioner/complainant is not in a position to proceed with the matter and suffered a huge loss and also not in a position to get BNW executed against the Respondent/Accused No.1 & 2. Further the complainant prayed to order proclamation in Sakshi Daily Newspaper of Telangana edition for securing the presence of the accused.
X Judicial Magistrate of First Class, Hyderabad

ప్రజావాణి ఫిర్యాదు.. పట్టించుకోరెందుకు?



సుభాష్‌నగర్‌లో అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు చేస్తున్న సంక్షేమ సంఘం ప్రతినిధులు

కుత్బుల్లాపూర్: ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా ఏ అంశాలపై సీరియస్ లేదు... అక్రమ నిర్మాణాలు కడుతున్నారని ఫిర్యాదు చేస్తే నిర్మాణం పూర్తయినా అటువైపు కన్నెత్తి చూడడం లేదు... అసలు ప్రజావాణి ఎందుకు.. అంటూ సుభాష్ నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు కుత్బుల్లాపూర్ ఉప కమిషనర్ నరసింహను ప్రశ్నించారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో ఉదయం 10: 30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 9 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో అధికంగా టౌన్ ప్లానింగ్ విభాగంలోని అక్రమ నిర్మాణాల విషయంపై ఐదు, ఇంజినీరింగ్ 2, హెల్త్ అండ్ శానిటేషన్ ఒకటి, యూజీడీ ఒకటి ఫిర్యాదులు రాగా సంబంధిత అధికారులకు వాటిని ఫార్వర్డ్ చేశారు. ఇంత వరకు బాగానే ఉంది.

- అసలు ఫిర్యాదు చేసిన వెంటనే సంబంధిత విభాగం అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాటి స్థితిగతులను గుర్తించాలి.. వాటిపై చర్యలు తీసుకోవాలి.. కానీ ఇక్కడ జరుగుతున్న తంతు మరోలా ఉంది.. సుభాష్ నగర్ ప్రాంతంలో 400 గజాల స్థలంలో రేకుల షెడ్డు ఏర్పాటు చేసి అక్రమ నిర్మాణం చేపడుతున్నారని సంక్షేమ సంఘం ప్రతినిధులు గత రెండు వారాల క్రితం ఫిర్యాదు చేశారు.

సర్కిల్–26లో రెండు ఫిర్యాదులు..

గాజులరామారం సర్కిల్ 26లో నిర్వహించిన ప్రజావాణిలో రెండు ఫిర్యాదులు వచ్చాయి. ఇంజినీరింగ్, రెవెన్యూ విభాగంలో సమస్యలపై రెండు ఫిర్యాదులు వచ్చినట్లు ఇన్‌చార్జిగా వ్యవహరించిన హరిబాబు తెలిపారు. వీటిని పరిశీలించి వచ్చే వారంలోపు సంబంధిత ఫిర్యాదుదారులకు స్టేటస్ వివరాలను తెలుపుతామని పేర్కొన్నారు.

- ఇప్పటి వరకు ఏ ఒక్క అధికారి అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేకపోవడంతో సదరు నిర్మాణదారుడు పనులు ప్రారంభించి ఓపెనింగ్ చేశాడు.. దాని పక్కనే 500 గజాల్లో మరో కొత్త నిర్మాణం చేపడుతున్న విషయంపై కూడా సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తూ గతంలో ఫిర్యాదును ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. కేవలం దరఖాస్తులు తీసుకొని వెళ్తున్నారే తప్ప చర్యలు చేపట్టకపోవడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సెల్లార్ నిర్మాణంపై మాట మాట్లాడకుండా...

పేట్ బషీరాబాద్ హై టెన్షన్ రోడ్డు లో ఓ వ్యక్తి సెల్లార్ నిర్మాణం చేపట్టగా గతంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నరసింహ టౌన్ ప్లానింగ్ అధికారి ప్రభావతి అక్రమ నిర్మాణానికి రూ. రెండు లక్షల జరిమానా విధించారు. సదరు సెల్లార్ నిర్మాణాన్ని నిలిపి వేయాలని ఆదేశించారు. నిర్మాణదారుడు అధికారుల ఆదేశాలను పక్కనపెట్టి సెల్లార్ నిర్మాణ పనులు తిరిగి చేపడుతున్న విషయంపై ఈనెల 9వ తేదీన సాక్షిలో 'అధికారులే అండ.. దండ..!!' అన్న కథనం ప్రచురితం కాగా ఉప కమిషనర్ నరసింహ స్పందించి టౌన్ ప్లానింగ్ అధికారులతో పనులు నిలుపుదల చేస్తానని చెప్పుకొచ్చారు.

- కానీ ఇప్పటివరకు సంబంధిత సెల్లార్ నిర్మాణాన్ని ఆపకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతిరోజు ఉప కమిషనర్ అటువైపుగా వస్తూ వెళ్తూ ఉన్నప్పటికీ సంబంధిత నిర్మాణం కంటికి కనిపించకపోవడం పై అనుమానాలకు ఆద్యం పోస్తున్నట్లు అవుతుంది. ఇదే విషయంపై నూతనంగా బాధ్యతలు చేపట్టిన టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్ ను 'సాక్షి'వివరణ కోరగా తనకు ఆ విషయం తెలవదని.. ఇంకా నేను ఫీల్డ్ విజిట్ చేయలేదని చెప్పారు.